క్లుప్తంగా

జాతరను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లిలో మే 1 నుంచి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న ఎరుకల నాంచారమ్మ జాతరను జయప్రదం చేయాలని డీఆర్‌డీఓ, గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్ మాట్లాడుతూ జాతర సందర్భంగా దేవాలయం వరకు సీసీ రోడ్డు, భక్తులకు తాగునీరు, టాయిలెట్లు, కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ అందెల హరీష్‌యాదవ్, ఎరుకల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు నిలుస్తాయని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,తుమ్మల నర్సయ్య, వాకిటి ఆనంతరెడ్డి, పాశం సత్తి రెడ్డి,బొల్ల శ్రీనివాస్, గారిసే రవి, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, సురేందర్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

నేడు హుండీల లెక్కింపు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి హుండీల్లో భక్తులు సమర్పించుకున్న నగదు, నగలను గురువారం లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ గీతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండ కింద గల శ్రీసత్యనారాయణస్వామి వ్రత మండపంలో ఉదయం 9గంటల నుంచి లెక్కింపు ఉంటుందని ఈఓ పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పల్లపు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులుగా రామగిరి కిష్టయ్య, దుబ్బ అంజయ్య, ఉపాధ్యక్షులుగా పాశం కరుణాకర్ రెడ్డి, శ్యామల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వట్టిపెల్లి పరమేశ్వర, కోశాధికారిగా శ్యామల అంజయ్య, సహాయక కార్యదర్శిగా దుబ్బ లింగస్వామి, కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా బండారి కలమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండారి సాయి, ఉపాధ్యక్షులుగా బండారి మనోజ్, రాయగిరి అఖిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, గరిసే రవి, సంజీవరెడ్డి, మల్లేష్, బండారి నరేష్, శ్రీనివాస్, మద్ది రామ్ రెడ్డి, వనగంటి రమేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

చౌటుప్పల్: మున్సిపల్ కార్యాలయంలో గుండెపోటు నివారణ (సీపీఆర్) చర్యలపై బుధవారం సిబ్బంది, కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైద్యాధికారి చింతకింది కాటంరాజు ఇన్‌చార్జ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఓ మధుసూదన్‌రావు, ఆర్ఐ రఘుపతి, హనుమాన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోళ్లను ప్రారంభించాలి

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయన వెంట నాయకులు కోట రాంచంద్రారెడ్డి, విష్ణు, మంచాల మధు, జంగయ్య, అనిల్ పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో 'డబుల్ ఇళ్ల' లబ్ధిదారుల ఎంపిక

మోటకొండూర్: పాత మోటకొండూర్ పరిధిలో నిర్మించిన 40డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్ల లబ్ధిదారులను బుధవారం నిర్వహించిన గ్రామసభలో లాటరీ తీసి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పరిమళాదేవి, తహసీల్దార్ జ్యోతి, గ్రామసర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, మారబోయిన సిద్దులు, ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డుల స్వాధీనం

మోటకొండూర్: మండలంలోని సికింద్రనగర్ సర్పంచ్ పామిశెట్టి మేరిసింహరాయలు సెక్రటరీ సోఫియాలపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బుధవారం ఎంపీఓ కిషన్ విచారణ చేశారు. అనంతరం పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా 'డబుల్ ఇళ్లు'

- ఏడాది క్రితమే పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు
- అయినా పంపిణీ చేయని అధికారులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న వైనం


చత్రఖానిగూడెంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు


డబుల్‌బెడ్ రూమ్ ఇంటిలో తాగి పడివేసిన మద్యం సీసాలు

బీబీనగర్ : పేదలకు పంపిణీ చేయాల్సిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఇళ్లు నిర్మించి ఏడాది కావస్తున్నా ఇప్పటి వరకు ఎవరికీ పంపిణీ చేయలేదు. దీంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన 'డబుల్' ఇళ్లు నిరుపయోగంగా మారి దెబ్బతింటున్నాయి. సొంతింటి కోసం ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్న పేదల కల నెరవేరడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో భాగంగా మండలానికి 60 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో బీబీనగర్‌లోని లెప్రసీ కాలనీలో 30 ఇళ్లు, కొండమడుగు చత్రఖానిగూడెంలో 30 ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే బీబీనగర్‌లోని లెప్రసీ కాలనీలో 10 ఇళ్లు పూర్తికాగా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ పంపిణీ చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారు. కొండమడుగు చత్రఖానిగూడెంలో 30ఇళ్లు పూర్తవగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ పలువురు నుంచి అభ్యంతరాలు రావడంతో లబ్ధిదారుల ఎంపికను పెండింగ్‌లో ఉంచారు. ఫలితంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. తలుపులు, కిటికీలు, పైప్‌లైన్లు దెబ్బతింటున్నాయి.

ఇళ్లకు తాళాలు వేయకపోవడంతో..

మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయలేదు. దీనికి తోడు పూర్తయిన ఇళ్లకు తాళాలు వేయకపోవడంతో ఆ ఇళ్లు ఆకతాయిలాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఈ ఇండ్లలో ఎక్కడ చూసినా మద్యం బాటిల్లు దర్శనమిస్తున్నాయి. ఈ ఇండ్లలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా.. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండ


కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పట్టణంతో పాటు మండలానికి చెందిన మొత్తం 124 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు పోచంపల్లి పట్టుచీర, దోతిలను అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య,బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జనగాం పాండు, ప్రకాష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల సుగుణమ్మకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును బుధవారం సర్పంచ్ గనగాని మాధవిమల్లేశం గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

భువనగిరి : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని న్యూడూమెన్షన్ ఇంటర్నేషనల్ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్ఓ అశోక్, డాక్టర్ బాబు, శ్రీనివాస్, సురేందర్, మధు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వకు సాగు నీరందించాలి


యాదగిరిగుట్ట రూరల్: మాట్లాడుతున్న కృష్ణ

ఆత్మకూరు(ఎం): బునాదిగానికాల్వకు సత్వరమే సాగు నీరందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ కో హఠావో...దేశ్‌కో బచావో కార్యక్రమంలో భా గంగా సీపీఐ బైక్ ర్యాలీ ప్రారంభించి మా ట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలతో వివిధ రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. మండల కేంద్రంలో జూనియర్ కళా శాల, వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. ఈ సందర్భంగా కప్రాయపల్లి, పుల్లాయిగూడెం, ఆత్మకూరు(ఎం), తుక్కాపురం, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి, టి. రేపాక, మోదుబావిగూడెం, రాఘవాపురం, పల్లెర్ల, లింగరాజుపల్లి, కూరెళ్ల, తిమ్మాపురం, సర్వేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, జల్ది రాములు, పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. మండలంలో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర బుధవారం కాచారం గ్రామంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు శ్రీధర్, మండల కార్యదర్శి జానకి రాములు, మహేందర్, మహేందర్, బంగారి, పుష్ప, రాజు, హేమలత, ఇంజా, మల్లయ్య, బోధ స్వామి, నర్సయ్య, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గుండాల మండలం పెద్ద పడిశాలకు చెందిన కాంగ్రెస్ ఉపసర్పంచ్ బందెల ప్రమోద్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎర్ర పరుశ రాములు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు లింగస్వామి యాదవ్, బందెల ప్రసాద్, గడ్డ బయ్యమ్మ, కావటి మహేష్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమైందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పల్లెల్లో విస్తృతంగా చర్చలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పాత, కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలు, నాయకులు కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఎంపీపీ అమారావతి శోభన్ బాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, రైతు బంధు మండల కన్వీనర్ గడ్డమీది పాండరి, సీనియర్ నాయకులు కొలుకొండ రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు పసుల నాగరాజు, జనరల్ సెక్రటరీ నత్తి చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జంపాల కొమురయ్య తదితరులున్నారు.

ఎనిమిది మందికి మూడేళ్ల జైలు

వలిగొండ : మండలంలోని పులిగిల్లకు చెందిన ఎనిమిది మందికి గృహహింస చట్టం మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ రామన్నపేట అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి చందన బుధవారం తీర్పును వెలురించారు. మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఎడ్ల వెంకట్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, ఎడ్ల పెంటమ్మ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూర్ మండలానికి చెందిన సరిత, వెంకట్ రెడ్డి,గోలిగూడెం గ్రామానికి చెందిన కొంతం అనిత, కొంతం ఎల్లారెడ్డిపై మోపిన నేరారోపణ రుజువు కావడంతో జైలు శిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పు వెలువరించినట్లుగా వలిగొండ ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తుర్కపల్లి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మన ఊరు – మన బడి కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ క్రిష్ణ, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు రద్దు చేయాలి

భువనగిరిటౌన్ : సమ్మర్‌లో నిర్వహించే ప్రత్యేక తరగతులు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవు ప్రకటించిందన్నారు. గతంలో ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవులో తరగతులు నడిపిస్తే చర్యల తీసుకునే ప్రభుత్వం స్వయంగా విద్యాశాఖ గురుకుల పాఠశాలలో వేసవి సెలవులలో ప్రత్యేక తరగుతుల బోధనకు చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో అధ్యక్షులు అనిల్, మల్లేశం, పల్లె శివ, నాగరాజు, రాజు, నరేష్, రాజేష్, శివ, రాజు ఉన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు(ఎం): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సైతం పరిష్కరించకపోవడంతో పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు సుమారు రూ. 40లక్షల వరకు రావాలని అట్టి బిల్లులు ఇవ్వకుంటే అధికారుల కార్యాలయాలకు తాళాలు వేస్తామని ఆత్మకూరు (ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తనకు సహకరించడం లేదని తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు సభ దృష్టికి తీసుకొచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో విద్యుత్ మీటర్లు బిగించాలని ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి కోరారు. సింగారంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ తెలిపారు. పల్లెపహాడ్‌లో ఐదు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ సుబ్బురు వెంకటేశ్వర్లు కోరారు. కాగా సర్వ సభ్య సమావేశానికి ఆరుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు అయ్యారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసీల్దార్ ఎం. జయమ్మ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి


మాట్లాడుతున్న దూడల భిక్షంగౌడ్

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోతుందన్నారు. పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించే అర్హత, స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి దాసోజు భిక్షమాచారి, నాయకులు బత్తుల జంగయ్య, గోశిక రాజేందర్, మునగాల తిరుపతిరెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఎల్లంకి పాండు, బోయ అంబేడ్కర్, కట్ట కృష్ణ, మునగాల మహిపాల్‌రెడ్డి, బోయ లింగస్వామి, బాతరాజు లింగస్వామి, శంకరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రామన్నపేట : భువనగిరిలో రాంబాబు, రాజేంద్రనగర్‌లో రవికాంత్ అనే న్యాయవాదులపై జరిగిన దాడులను నిరసిస్తూ బుధవారం రామన్నపేటలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ హన్మంత్‌గౌడ్, బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీశైలం, ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్వంచ జగతయ్య, యాదయ్య, బర్ల డేవిడ్, దినేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం చేస్తూ బుధవారం బీజేపీ నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌చార్జీ గుజ్జ రామచంద్రం, బూత్ కన్వీనర్ కటుకం నాగేష్, నాయకులు గుర్రం విద్యాసాగర్, గొర్రెంకల పాండు, బోగ పాండు, మార్కండేయులు, బూరెల శ్రీనివాస్, రేగొండ భాస్కర్, పిట్టల కృష్ణమూర్తి, శెట్టి అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టాలి


నిరసన తెలుపుతున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

భువనగిరి : జిల్లాలోనే పాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం టెన్త్ పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతున్న దివ్య బాల విద్యాలయంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల దామోదర్, యాదయ్యలు మాట్లాడుతూ.. టెన్త్ మూల్యాంకనం కేంద్ర వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని మూల్యాంకనం రేటు ఒక్కో పేపర్‌కు రూ. 30ల చొప్పున చెల్లించాలన్నారు. గత సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ స్పాట్ మూల్యాంకనం బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మల్లేశం, సైదులు, సుధర్మారెడ్డి, సరోజ, రవికుమార్, రమణరావు, లక్ష్మి, గోపాలకృష్ణ, సుదర్శన్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి


మహిళతో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో బుధవారం హాత్ సే హాత్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అన్ని వర్గాల ప్ర జలను సీఎం కేసీఆర్ మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కండర క్షీణత బాధితుల సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం : కండర క్షీణిత బాధితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, ఎం.రవికుమార్, కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు పంపిణీ



తుర్కపల్లి : రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్‌లో ని ముస్లింలకు బుధవారం రంజాన్ కానుకలను ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు రహెమత్ షరీఫ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్ యాట పోషమణిపెంటయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలోని ముస్లింలకు బుధవారం సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ రంజాన్ కానుకలు అందజేశారు. అలాగే ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్ తన స్వంత నిధులతో రంజాన్ కానుకలు(తోఫా) అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు అదిల్, శ్రీనివాస్ గౌడ్, ప్యారారం రాములు, సంగిరాజు, బాల్ సింగ్ లక్ష్మణ్ నాయక్, సతీష్, గణేష్ కుమార్, గోవర్ధన్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన సొంత డబ్బులతో రంజాన్ పండుగ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, మహేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

మోత్కూరు : వచ్చే నెల 5 నుంచి పంచాయతీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నోటీసులను పంచాయతీ కార్మికులు బుధవారం మండల పరిషత్ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరారం భాస్కర్, మండల అధ్యక్షులు సూరారం నాగయ్య, కార్మికులు రాచకొండ స్వామి, కె.అంజయ్య, మరిపల్లి కృష్ణ, పరశురాం, వెంకన్న, సైదులు, బుచ్చయ్య పాల్గొన్నారు.


సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

వైభవంగా విష్ణు గాయత్రీ హవనం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని శుభోదయ గార్డెన్స్‌లో అఖండ నామ ఆశ్రమ పీఠాధిపతి ప్రసన్న కృష్ణదాసు ప్రభూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అక్షయ సువర్ణ లక్ష్మీనారాయణ మహాయజ్ఞం కొనసాగుతుంది. బుధవారం విష్ణు గాయత్రి హవనాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆశ్రమంలో నిత్య పూజలు, హోమాది పూజలు నిర్వాహకులు జరిపించారు. ఉదయం 9గంటలకు ఆశ్రమ పీఠాధిపతి ప్రసన్న కృష్ణదాసు ప్రభూజీ, ఆయా ప్రాంతాల స్వామీజీలు యాదాద్రి కొండ చుట్టు గిరిప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి


డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రూ. 4.73 లక్షల జెడ్పీ నిధులతో మండల పరిధిలోని దామెర గ్రామంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారెడ్డి అండాలు, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పంచాయితీకార్యదర్శి కల్పన, ఉపసర్పంచ్ నిమ్మల మమతశేఖర్, వార్డు మెంబర్లు కోరె ప్రకాష్, సాతిరి రజిత, మాదిరెడ్డి శేఖర్‌రెడ్డి, బైకని ముత్తమ్మ, లక్ష్మమ్మ, ఉప్పునూతుల నర్సింహ్మ, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మధు, శివ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కందుకూరి విజయలక్ష్మి బుధవారం మృతి చెందింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగులాల్, అయిలయ్య, భిక్షం, కె.నగేష్, వై.రాములు పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని నాతాల్లగూడెం గ్రామానికి చెందిన బండారి నర్సింహ కు బుధవారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో వీరమల్ల బాలేశ్వర్, పార్వతమ్మ, రామనర్సింహ,లింగ స్వామి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన గీత కార్మికుడికి టాడి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15వేల చెక్కును బుధవారం రాష్ట్ర కల్లు గీత కార్మిక ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాడి కార్పొరేషన్ అధికారి యాదయ్య, జయరాములు, భిక్షం గౌడ్, కానుగు అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

ఫిష్‌పాండ్ పనుల పరిశీలన

సంస్థాన్‌నారాయణపురం : మండల పరిధిలోని గుజ్జ గ్రామంలో చేపట్టిన ఫిష్ పాండ్ పనులను బుధవారం ఎంపీడీఓ రాములు పరి శీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యా దవరెడ్డి, లహరి, టీఏ మల్లేష్, ఎఫ్ఏ నర్సింహ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన న్యాయవాదులు

భువనగిరి : జిల్లా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది గజ్జెల రవీందర్‌రెడ్డి నియమితులైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని పలువురు న్యాయవాదులు కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, గోట్టిపాముల బాబురావు న్యాయవాదులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గుండాల : ఈ నెల 21 నుండి 22 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న సైకిల్ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, హరిశ్చంద్ర, కొమురయ్య, యేసూబు, యాదయ్య, స్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

రామన్నపేట : ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. బుధవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సర్పంచ్ కాటెపల్లి సిద్దమ్మ యాదయ్య, ఎంపీటీసీ పూస బాలమణినర్సింహ, ఉపసర్పంచ్ గర్దాసు సురేష్, వైద్యాధికారి అశ్వినికుమార్, చాందస్వి, కార్యదర్శి రసూల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

యాదగిరిగుట్ట రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న లప్పానాయక్ తండా గ్రామానికి పరిహారం చెల్లించాలని కోరుతూ రిజర్వాయర్ కట్టపై తండా వాసులు చేపట్టిన నిరసన దీక్ష బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద బుధవారం రాత్రి ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

వలిగొండ : మండలంలోని వర్కట్ పెల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో రూ.2 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణపనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాతరాజుఉమా బాల్ నర్సింహ, సర్పంచ్ మీసాల శేఖర్, వైద్యాధికారి స్వామి, సత్యవతి పాల్గొన్నారు.